రాజీవ్ విద్యామిషన్, ఆంధ్రప్రదేశ్
సంగ్రహణాత్మక మదింపు / సమ్మేటివ్ అసెస్‌మెంట్
మోడల్ పేపర్

సమయం : 2 ½ గంII

విద్యార్థి పేరు : ....

రోల్ నెంబర్ : ....

విషయం : సాంఘికశాస్త్రం

తరగతి : 8వ తరగతి

విద్యాప్రమాణం	వి.ప్ర- I	వి.ప్ర- II	వి.ప్ర- III	వి.ప్ర- IV	వి.ప్ర- V	వి.ప్ర- VI	మొత్తంపై గ్రేడు
గ్రేడు							

I. భావనల అవగాహన

1. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రవహిస్తున్న నదులు, వాటి ఉపనదులను పేర్కొనుము?
2. 1857 తిరుగుబాటుకు కారణాలను వివరింపుము?
3. ప్రజాస్వామ్యమునకు, రాజరికానికి ఉండే తారతమ్యాలను వివరింపుము?
4. ఒక ఉద్యమ దారునికి ఉండవలసిన లక్షణాలు ఏవి?
5. మన దేశంలో యూరోపియన్లు వలసలను స్థాపించుటకు దారిలేసిన పరిస్థితులేవి?

II. చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం.

పాఠ్యపుస్తకంలోని 180వ పేజీలో గల (IV) సహకార సంఘాలు అను విభాగం (2) రెండు పేరాలు చదివి క్రింది ప్రశ్నకు జవాబు వ్రాయుము.

6. సహకార సంఘాలు తమ లక్ష్యాలను సాధించాలంటే అధిగమించాల్సిన అవరోధాలేవి?

III. సమాచార నైపుణ్యము

7. కింది పట్టికను పరిశీలించి ప్రశ్నలకు జవాబులు ఇవ్వండి.

క్ర.సం.	గవర్నర్ జనరల్	కాలం	సంస్కరణలు
1	వారన్ హేస్టింగ్స్	1773 - 85	ద్వంద్వ ప్రభుత్వం రద్దు చేయడం - కంపెనీ ఖజానాను ముర్షిదాబాద్ నుండి కలకత్తాకు మార్చడం.
2	కారన్ వాలీసు	1786 - 93	1793లో భూమి శిస్తును వేలం వేయు విధానమును రద్దు చేసి, శాశ్వత శిస్తు నిర్ణయ పద్ధతిని ప్రవేశ పెట్టడం.
3	వెల్లస్లీ	1798 - 1805	సైన్య సహకార పద్ధతిని ప్రవేశపెట్టడం
4	విలియం బెంటింగ్	1828 - 35	సతీ సహగమన నిషేధ చట్టం. బందిపోటు దొంగలను అణచి వేయడం. ఆంగ్ల విద్యను ప్రారంభించడం.
5	డల్హౌసి	1848 - 56	ఇతడు ప్రవేశపెట్టిన రాజ్య సంక్రమణ సిద్ధాంతం 1857 విప్లవానికి కారణమైనది.

i. సాంఘిక సంస్కరణలు చేసిన గవర్నర్ జనరల్ ఎవరు?

ii. మనదేశంలో గవర్నర్ జనరల్‌గా ఎక్కువ కాలం పనిచేసిన వారెవరు? ఎంత కాలం?

iii. బ్రిటీషు వారు రెవెన్యూ విధానంలో తీసుకు వచ్చిన సంస్కరణలేవి?

iv. 1857 తిరుగుబాటుకు కారణమైన చట్టమేది? వివరించుము?

v. సతీ సహగమన నిషేధ చట్టం గురించి నీకేమి తెలియును?

ప్రాజెక్టు పని

8. దినపత్రికలలో వచ్చే సమాచారం ఆధారంగా వారం రోజుల ఉష్ణోగ్రతలను సేకరింపజేసి, ఆ వారంలో గల అధిక, అల్ప ఉష్ణోగ్రతలను మరియు సగటు ఉష్ణోగ్రతను నమోదు చేయించాలి. వారి పని తీరున బట్టి విద్యార్థులకు తగిన గ్రేడులను ఇవ్వవలెను.

VI. కారణ కారక సంబంధాలు

9. "మనదేశంలో లౌకికతత్వం ఆవశ్యకత ఎంతో ఉంది" చర్చించుము?

10. బ్రిటిషు వారి పరిపాలన భారతదేశాన్ని ఏవిధంగా ప్రభావితము చేసిందో తెలియజేయుము?

11. ఉత్పత్తి సాధారణాలు చేసిన ఉత్పత్తే మూలధనం అని నీవు ఎట్లు చెప్పగలవు?

V. మ్యాపింగ్ మరియు చిత్రాల అవగాహన

12. పాఠ్య పుస్తకములోని పేజి.నెం.78లో గల పటాన్ని చూసి క్రింది ప్రశ్నలకు జవాబులు రాయండి?

i. మరాఠా ప్రాంతంలో గల నగరాలు ఏవి?

ii.  ఈ గుర్తు పటములో ఎవరి ప్రాంతాలను తెలుపుచున్నది.

iii. బ్రిటీషు ఆధీనంలో గల ప్రాంతాలు ఏవి?

iv. ఈ పటంలో గల బ్రిటీషు రాజ్యాలు ఏ సంవత్సరానికి చెందినవి?

v. బ్రిటీషు పాలిత ప్రాంతాలు ఏ తీరములో ఎక్కువగా ఉన్నాయి?

13. మీకిచ్చిన ఆంధ్రప్రదేశ్ పటంలో ఈ క్రింది వానిని గుర్తించుము.

ఎ. గోదావరి నది   బి. కొల్లేరు సరస్సు   సి. అదిలాబాదు

డి. నెల్లూరు   ఇ. బంగాళాఖాతం

VI. ప్రశంస మరియు సున్నితత్వం

14. అంటార్కిటికా ఖండంపై నిర్వహించబడుచున్న శాస్త్రీయ పరిశోధనలను గూర్చి నీకేమి తెలియును.